


# మినీకథావీధి



## పరిచయం

ఇంకా విద్యార్థినే. చదువుతున్నది రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి వరంగల్‌లో. సివిల్ ఇంజనీరింగులో మూడో సంవత్సరం. చలం, కొడవటిగంటి, పురాణం, రంగనాయకమ్మ, బీనాదేవి రచనలంటే ఇష్టం. నా చిన్ని జీవితానుభవం ($4^2+4$ సంవత్సరముల)లోనే నా చుట్టు జరుగుతున్న సంఘటనలను, సమస్యలను ఏర్చి కూర్చి రచనలు చేయాలనే తపన. మినీ కథల పోటీ ద్వారా యువతను ప్రోత్సహిస్తున్న 'ఆంధ్రజ్యోతి'కి కృతజ్ఞుణ్ణి.

— ఎస్. సంజీవ్

## పిచ్చుక గూళ్ళు!

ఎస్. సంజీవ్



"కాలమనే కడలిలో....
ఈ జీవిత రంగం
ఈ జీవి తరంగం
ఎప్పుడు కదులుతుందో అలలా....
ఎప్పుడు కరుగుతుందో కలలా...."— కవితలు వ్రాయడం తప్ప, ఏం చేయను, నిద్దరరాని ఈ అర్ధరాత్రి! 'కవిత' లేని ఈ రాత్రి, ఎలా గడపాలో తోచడంలేదు. ఎటూ తోచనప్పుడల్లా నాకు తోచేది ఒక్కటే, కవితలు వ్రాసుకోవడం!

కవితలైనా ఎన్నని వ్రాయను? ఉత్తినే భావుకుల్లా వెన్నెల్లో, మేఘాల్లో శయనించలేను. స్వేచ్ఛా విహంగాలతో, కృష్ణా తరంగాలతో పయనించలేను. నిజమైన జీవన పయనం తెలిసింతర్వాత.

ఈ జీవన పయనంలో ఎందరో కలిశారు. కలుస్తున్నారు. కలుస్తారు. కాకపోతే వాళ్ళలో మళ్ళీ వర్గీకరణ- పరిచయస్థులని, నేస్తాలని, ప్రాణమిత్రులని బంధువులని, వగైరా.... వగైరా....

వగైరా వగైరాల గూర్చి ఆలోచిస్తూ పోతే ఎన్నో వగైరాలు. అందుకే వగైరాలనలా వదిలేసి, నిద్ర కుపక్రమిద్దామనుకున్నాను.

అనుకోవడానికేం, అనుకోవచ్చు. కాని, అనుకున్నవన్నీ జరగొద్దూ? కాని, జరగకపోవడానికి నేనేం క్రికెట్ ఆటగాడ్నై ప్రసిద్ధి గాంచాలనుకోలేదే. ఏ సినీనటితోనో సరదాగా గడపా లనుకోలేదే. ఆఫ్టరాల్ ఆదమరచి నిద్దరపోవాలనుకున్నాను. అంతే! కాని, నిద్దరా రావడంలేదు, కవిత లేదని!

అన్నట్టు, నా అవస్థ చెబుతుందనుకొంటాను, కవిత, మా ఆవిడని! ఆవిడేమో అమ్మగారింటి కెళ్ళింది, వాళ్ళమ్మమ్మ కూతురు కూతురుకు కూతురు పుట్టిందని.

ఈ పుట్టడాలతోనే భారత దేశపు బాధ రోజురోజుకూ పెరుగుతుంది. పెరుగుతున్న బాధనుగూర్చే ఆలోచిస్తుంటే యింకా పెరుగుతుందేతప్ప తరగదు. తరగాలంటే ఏదో మెరుగైన ఉపాయమాలోచించాలి. మా ఆవిడలేని బాధ పోవాలంటే, గత జ్ఞాపకాలతో కాలక్షేపం చేయడమే ఉత్తమ సాధన మనిపించింది.

గత స్మృతుల్లో తీయని జ్ఞాపకాలంటే విద్యార్థిదశలోనే! అందుకే నా చిన్నప్పటి డైరీలన్నీ భద్రపరచాను.

ఏదో డైరీకోసం వెతుకుతుంటే, ఓ డైరీ మధ్య పేజీల్లో మడిచిన కాగితం కంటపడింది. ఏవిటా అని విప్పితే—

4-2-4.

ఆర్.ఇ.సి., వరంగల్—4.

"సుకుమారి, కుమారి రాజ్యలక్ష్మికి,

రాజీ! అని నా మనసారా పిలవాలనుంది. ఏమనుకోకేం, అలా పలకరించినందుకు. అయినా, పలకరింత ఎలా వుంటేనేం? ప్రేమించే హృదయానికి కావల్సిందల్లా పులకరింత, కదూ!

రాజీ, సమీరుడి గాలికే సతమతమయే సుమం, తేటి తనచుట్టూ తిరిగితే వద్దంటుందా? తన యవ్వన మకరందాన్నాస్వాదిస్తుంటే తగునా అంటుందా? పైగా, 'తన జీవనం, జావళీలుపాడే ఆ అళికే అంకితం' అంటుంది. మరి, ఆ తుమ్మెద పూవునెలా పలకరించిందంటావ్! ♥ పూవు పైనం, తేటి ప్రణయం, పాటిభాషు



"పేదరికం ప్రతిభకు తల్లిలా చేయూత నిస్తుంది."

*  *  *

ఒక మూర్ఖుణ్ని తనదే తప్పని ఒప్పించ డానికి మంచిమార్గం, అతని దారిన అతన్ని పోనియ్యటమే.

—జోష్ బిల్లింగ్స్

*  *  *

వ్యాపారంపై ఆధారపడిన స్నేహం, స్నేహం ఆధారంగా గల వ్యాపారంకంటే ఎంతో మంచిది.

— జాన్ డి. రాక్‌ఫెల్లర్

*  *  *

దాతృత్వం ఎదుటివాని అవసరాన్ని మాత్రమే గణనలోకి తీసుకొంటుందిగాని, ఆ అవసరం వెనుకగల కారణాన్ని గుర్తించదు.

— జర్మన్ సామెత

*  *  *

మనమెంత అధ్యయనం చేస్తామో అంతగా మన అజ్ఞానాన్ని తెలుసుకోగల్గుతాం.

—పి. బి. షెల్లీ

*  *  *

జనులను నమ్ము. వారు నీ యెడల నమ్మకంగా ఉంటారు వారిని గొప్పగా పరిగణించు. వారు నిజంగానే గొప్పగా కనిపిస్తారు.

—ఎమర్సన్

*  *  *

బలం అన్నిటినీ జయించగలదు. కాని, అది సాధించే విజయాలుమాత్రం క్షణికం.

—లింకన్

*  *  *

విధేయత నేర్చిన వ్యక్తికే, ఆజ్ఞాపించడం తెలుస్తుంది.

—సలోన్

*  *  *

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కాని, మార్పు మాత్రమే అభివృద్ధిని కనపర్చ గల ఏకైక సాధనం.

—ఛార్లెస్ ఎఫ్. కేటరింగ్

సేకరణ: —డీవీ ఎన్నెమ్ శర్మ

ప్రేమఘోష ఆ కరుణశ్రీకికూడా తెలియదేమో !

అందుకే రాజీ, ప్రేమకు భాష ముఖ్యం కాదు. పల్కరింతలు అంతకన్నాకాదు. కావల్సిందల్లా, అనురాగం, అభిమానం !

అభిమానంతో నిన్ను చూస్తుంటే, నాలో ఏదో అనుభూతి ! భాషకందని భావమది ! 'ఏమిటిది ?' అని నన్ను నేనే ప్రశ్నించుకొనేట్టు చేసిన ఆలోచనమ్ములవి ! దేవులపల్లి అన్నట్టు, 'అర్థమ్ముకాని భావ గీతమ్ములవి !!'

ఏమైనా, నీవు తెలిసినా, నీ అడ్రసు తెలవదు పోస్ట్ చేద్దామన్నా ! పోస్ట్ చేద్దామన్నా ధైర్యంలేదు. అందుకే యిది నా పోస్ట్ చేయని ప్రేమలేఖ !"

(పోస్ట్ చేయని) ప్రేమలేఖలు చదవడానికెంత బావుంటాయో నా వెర్రిబావుల ప్రేమకు, నే ఉత్తరం వ్రాసుకున్నతీరుకు నవ్వొచ్చింది.

ఈ నవ్వైనా, నడవనంటున్న నడిరేయిని తెల్లారేలాచేస్తే ఎంత బావుండేది ? అప్పుడే తెల్లారదని తెలుసు. అందుకే, గదంతా తిరుగుతున్నాను, గూర్ఖా గస్తీ తిరిగినట్టు ! అలా తిరుగుతుంటే, కవిత, తనడైరీలుంచుకొనే బీరువాతాళంతీసుంది.

తాళమేసుకోవడం మర్చిపోయింది. పిచ్చిది! తాళం వేద్దామని వెళ్తే తాళాలు పక్కనే ఉన్నాయ్‌కాని, మనసులో ఏదో కోర్కె పుట్టింది. తన డైరీ చదివితేనో అని.మళ్ళీ వద్దనిపించింది. ఇంతలో ఓ కవర్ కన్పించింది. విప్పితే, ఉత్తరం—

హైద్రాబాద్

మైడియర్ కవీ !

నీవు కవితలూ, కథలూ వ్రాస్తావని తెల్సింది. అందుకే 'కవీ!' అన్నాను. ఎన్ని కవితలల్లావో !

పేరైనా తెలవని నీ కోసం, ఆ సాన్నిధ్యం కోసం నా ఎడదలో ఏదో పిలుపు ! మరేదో మైమరపు !! ఎందుకో ?

ఎందుకైనా, నీవు నాకంటే కాస్త చిన్నోడివైనా, ఈ చిన్నోడిమీదే నా మనసు ! ఏమిటో ఈ పిచ్చిమనసు అంతకన్నా పిచ్చివయసు! వయసు- మనసు !!

అయినా, వయసుకు మనసుకు పొంతనేమిటి ? వయసుతో నిమిత్తంలేకుండా ఎక్కడికో పరుగులు తీస్తుంది మనసు ! మనసు చెప్పినా వినకుండా ఉరకలు వేస్తుంది వయసు ! (నా కన్నెవయసు !)

ఏమ్మా, నా కంటె (వయసులో) చిన్నవాడిమీద మనసుపోకూడదా ? పెళ్ళంటే అసలే ఒప్పుకోరు ఈ పెద్దాళ్ళు! అదేదో వాళ్ళ సొంతం అన్నట్లు. మనిష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించడానికి, ఎవరిచ్చారు వాళ్ళకా అధికారం ? మనం యెదిరించేదాకా బెదిరిస్తూనే వుంటారు. మనమే తిరగబడ్డనాడు, ఏ ఒక్కరూ బెదిరించలేరు. ప్రేమికులను అదరగొట్టలేరు. అందుకే నీ కోసం నా తనువంతా, అణువణువునా నిండిపోయిన నీ కోసం, నేను నా యిష్టాన్ని యిష్టపడని మా వాళ్ళను యెదిరిస్తాను.

ఏయ్ పిచ్చీ....ఏది పోయినా దొరుకుతుందేమో కాని, దొరకనిది ఒకటుంది, 'కాలం'! కాని, కాలంకన్నా విలువైనది, వెలలేనిది మరొకటుంది, 'మనసు'! అదీపోతే యిక దొరకనే దొరకదు.

మరి నా మనసును పోగొట్టుకొన్నాను. ఏం చేయనబ్బా ? అది ఎక్కడికో పోలేదు- నీ గుండెలోకే .... నీ దగ్గరికే వచ్చింది.

ఓ నా కవీ ! వెన్నెల్లో కొబ్బరాకులు తడుస్తున్నాయ్. నీ చూపుల్లో తడిసే నా తనువు తపన గుర్తొస్తే ఏదో మధురానుభూతి- ప్రేమానుభూతి- నీవైతే రాసుకునే వాడివేమో ఓ కమ్మని గీతి !

ఈ ఉత్తరం నేనే ఇస్తాను నీకు. (పోస్ట్ చేయడానికి అడ్రసేది, అసలు నీవేవి ?) 'ఆడపిల్లకింత ధైర్యమా ?' అని ఆశ్చర్యపోమాక. ఆడది అబల (అని రచయిత్రులెంత చిత్రించినా). అయినా తను కోరు

## కొత్త టెలిఫోన్లు

మీరు టెలిఫోన్లో మాట్లాడుతున్నప్పుడు అవతలి వ్యక్తి మీ ఎదుట కళ్ళకు కనబడుతుంటే ఎట్లా వుంటుంది ? అటువంటి టెలిఫోన్లుకూడా త్వరలో రానున్నాయి. వీటిని "వీడియో ఫోన్లు" అని అంటారు. పశ్చిమ జర్మనీ ఈ వీడియో ఫోన్లను గురించి జరిపిన ప్రయోగాలు విజయవంతంకావటంతో, పశ్చిమ జర్మనీ ప్రభుత్వం వీటి తయారీకి అవసరమైన ఆప్టికల్ కేబుళ్ళ ఉత్పత్తికి అనుమతి నిచ్చింది. ఆప్టికల్ కేబుళ్ళతో పాటు ఫైబర్ గ్లాసును ఉపయోగించడంవలన ఈ క్రొత్త టెలిఫోన్ల తయారీ సాధ్యమైంది. వీటిలో మొదట విద్యుత్తరంగాలను "లైట్ సిగ్నల్స్"గా మార్చి ఆప్టికల్ కేబుళ్ళ ద్వారా పంపుతారు. అవి మరల విద్యుత్తరంగాలుగా మారి శబ్దాన్ని, దృష్టిని కలుగచేస్తాయి. ఈ వీడియో ఫోన్లతో టెలికమ్యూనికేషన్ రంగంలో నూతన శకం ప్రారంభం కాగలదని భావిస్తున్నారు.

(గ్లోబల్)

కున్న వారికోసం, ఏఁవైనా చేస్తుంది.

నా (కల్పనా)కవీ ! నీ (రాక) కోసం. నా హృదయవాకిట తలుపులెప్పుడూ తెరచే ఉంటాయ్.

నీ రాక కోసం క్షణక్షణం చూసే....

నీ కోసం కళ్ళతోనే కైతలు వ్రాసే....

నీ కోసం మనకోసం ఏమైనా చేసే....

—నీ హృదయ రాణి.

ఉత్తరం చదవగానే కవితా నాలాంటి బాపతేనని గ్రహించాను. తనో పెద్ద భావుకురాలు అప్పట్లో! అని ఉత్తరమే చెబుతుంది.

ఉత్తరం చెప్పేదే నిజమయితే, కవి తెవరో కవిని ప్రేమించిందన్నమాట. చిన్ననాటి ప్రేమ!

"చిన్ననాటి ప్రేమలు, పిల్లలు యిసుకతో కట్టుకొనే పిచ్చుకగూళ్ళు !" కాల ప్రవాహంలో యెప్పుడు కలిసిపోతాయో వాటికే తెలవదు.

మా యిద్దరి ఉత్తరాలూ చేతిలో పట్టుకొని, బెడ్డుపై మేనువాల్చి ఆలోచిస్తుంటే, ఎప్పుడో కునుకు పట్టింది.

కునుకుపడితే, మనసు కుదుటపడుతుందట. కుదుటపడితే, తీపి కలలు కంటుందట!

ఆ కలల్లో కవిత 'డోర్'ను 'నాక్' చేస్తోంది- 'ఏఁవండీ' అని ప్రేమగా పిలుస్తో! డోర్ చప్పుడు యెక్కువ కావడంతో, కలకాదు, వాస్తవమని గ్రహించి తలుపు తీశా !

ఎదురుగ్గా కవిత! అయిదు నిముషాలకు నా కౌగిట్లో కవిత ! 'అంత' అయిం తర్వాత, డైనింగ్ టేబుల్ దగ్గర కవిత !

కవితకో కిస్ పడేసి, డ్యూటీకెళ్ళా ! సాయంత్రమవగానే ఇంటికొచ్చేశా. గూటికి చేరే పక్షిలా !

రెక్క విరిగిన పక్షిలా, కవిత కణతలు పట్టుకొనికూర్చుంది, చేతిలో కాగితాలతో.

"ఏయ్.... కవితా ! ఓనా ముదితా !!" ఉహూఁ.... లాభంలేదు. 'ఏఁవిటని' గడ్డం పైకెత్తాను. కన్నీళ్ళు రాలాయి, తెప్ప చినుకుల్లా !

"ఏఁవండీ", నా గుండెల్లో తలనాన్చి వెక్కి వెక్కి ఏడుస్తోంది. ప్చ్ ! ఆడది— ఆడదాని మది, కన్నీటి నిధి !

కవితను కదిపితే, లాభంలేదని కాగితాలు చూస్తే ఆ ఉత్తరాలు. ప్చ్! "ఏయ్ పిచ్చీ.... వీటికోసఁవేనా ఏడ్చేది.... ఊర్కోమ్మమ్మంటుంటే...."

"మీరేవీ అనుకోలేదా?"

"ఎందుకనుకోలేదు, నీవు మంచి భావుకురాలవని అది వుత్తి ఆకర్షణని-ప్రేమకోసం తపించే పిచ్చి పిల్లవని...."

"అప్పట్లో, ఏదో వ్రాసుకొనేదాన్ని. అసలెవరూ లేరు. నేనే ఏ కవినైనా ప్రేమిస్తే అలా ధైర్యం....గా వుంటానని" రాసుకొన్నాను. అందుకే దాచుకొన్నాను."

"పిచ్చికవితా, అంత ధైర్యంగా వుంటానన్నదానివి...ఇంతగాఏడుస్తావా."

"మీరు నమ్మకపోతేనో ...."

"మరి, నా ఉత్తరమో ...."

"మీరే అన్నారుగా అవి వుత్తుత్తి ఆకర్షణలని."

"గుడ్ అలా వుండాలి....ఏదీ ఒక్కసారి...."


వినూత్న సాంప్రదాయానికి నాంది

స్వాతి*

★ సర్వోన్నతమైన నాణ్యత
★ సర్వోన్నతమైన పనితనం
★ సర్వోన్నతమైన సుందరరూపం

దేశంలో 7 సం॥లు
గ్యారంటీతో లభించే
ఒకే ఒక కుట్టుమిషన్
మీ ఇంటికే అలంకారం




SWATHI*

సుదృఢమైన నిర్మాణానికి ప్రతీక

Adwave